క్లుప్తంగా

ఎమ్మెల్యే కైలే నేడు రాక

తోట్లవల్లూరు: పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మండలంలోని చాగంటిపాడు గ్రామానికి శనివారం విచ్చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు



గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో పౌర్ణమి ప్రత్యేక పూజలను శుక్రవారం వేద పండితులు నిర్వహించారు. అనంతరం చండీ హోమాన్ని వేద మంత్రోచ్చరణ నడుమ చేపట్టారు. పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి భక్తుల సర్వ శ్రేయస్సు, ఆయురారోగ్యా ఐశ్వర్య అభివృద్ధికి ఈ హోమాన్ని చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, వైఎస్సార్ సీపీ గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, కమిటీ ధర్మకర్తలు, ఆలయ అర్చకుడు శరత్‌చ్చంద్ర పాల్గొన్నారు.

భారీ వర్షం

గుడివాడ టౌన్: పట్టణంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు కురిసిన ఈ వర్షం కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వర్షం నీటితో డ్రెయినేజ్ వాటర్ కలిసి పరిసర ప్రాంతాలలో దుర్గంధం వెదజల్లాయి. ఊహించని రీతిలో ఇంతపెద్ద స్థాయిలో వర్షం రావడంతో ప్రయాణికులు సైతం ఎక్కడికక్కడ నిలిచిపోయారు.

నేడు మెగా వైద్యశిబిరం

గుడివాడ టౌన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గుడివాడ పట్టణానికి విచ్చేసిన రోజును గుర్తుచేస్తూ శనివారం మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్ లోని అంబేడ్కర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 1944 సెప్టెంబర్ 30న అంబేడ్కర్ ఓ బాలికల హాస్టల్‌కు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. ఆరోజును గుర్తుచేస్తూ ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రముఖ వైద్యులు ఈ శిబిరంలో సేవలందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సంఘాల నాయకులు వాసె మురళి, కంచెర్ల సుధాకర్, డాక్టర్ శ్రీనివాసరావు, సురేష్, జార్జిముల్లర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభం

ముదినేపల్లి రూరల్: ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మంజూరు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో లింగాలలో మూడు సీసీ రోడ్లు, డ్రెయిన్‌ను నిర్మించనున్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు కమదన నాయనబాబు మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పెడసనగంటి కనకాచారి, జంగం రాందాసు పాల్గొన్నారు.

గురజలో అన్నసమారాధన

ముదినేపల్లి రూరల్: వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని గురజ గాంధీబొమ్మ సెంటర్లో శుక్రవారం అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేతలు దూలం ఆది వినయ్‌కుమార్, ఎఎస్ బాబు స్వామివారిని దర్శించుకుని పూజల అనంతరం అన్నసమారాధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, సర్పంచ్ మంచాల సరస్వతి, ఉప సర్పంచ్ పెయ్యేటి కిరణ్మయి పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థల పరిశీలన



కైకలూరు: భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బీపీసీఎల్)కు చెందిన పెట్రోల్ బంకు నిర్మాణ స్థలాన్ని పల్లెవాడ గ్రామంలో జాయింట్ కలెక్టరు బి.లావణ్యవేణి శుక్రవారం పరిశీలించారు. నూతన బంకు నిర్మాణానికి 2012లో స్థలం కేటాయింపునకు యజమానులు రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. స్థలాన్ని పరిశీలించిన జేసీ డీఎస్‌ఓ ఆర్ ఎస్ఎస్ రాజు, తహసీల్దార్ మురళీకృష్ణకు పలు సూచనలు చేశారు.

సాయినాథుడికి అభిషేకాలు

ఐనంపూడి(పామర్రు): పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ దత్త సమేత అభయ సాయినాథుడి మందిరంలో భక్తుల చేత అభిషేకాలు చేయించారు. అనంతరం స్వామికి పూజా కార్యక్రమాలను జరిపించారు. తదుపరి వచ్చిన భక్తులకు అన్న సమారాధన చేశారు. దాతలు మల్లంపల్లి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ ఉపేంద్ర, సభ్యులు ఏఆర్‌కే చౌదరి, వీవీపీ ఎస్ ఆంజనేయులు, మనం ఆంజనేయులు, అర్చకులు కురాడ శివ దుర్గాప్రసాద్, అడ్డాడ హైస్కూల్ హెచ్‌ఎం పద్మ పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాల అమలు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎంపీపీ సురేష్

వెంట్రప్రగడ(పెదపారుపూడి): దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని పాటి మీద ప్రాంతంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి బ్రోచర్లను అందజేశారు. అంతర్గత రోడ్లు తదితర చిన్న సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిచి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని మన ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా టీడీపీ నాయకులు చుట్టూ తిరుగుతూ ముడుపులు చెల్లించుకోవాల్సివచ్చేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందన్నారు.

సమస్య ఉంటే ఫోన్ చేసి చెప్పండి..

గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే ఒక్క ఫోన్ చేసి సమాచారం చెబితే అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీ సభ్యులు జాజుల శ్రీనివాసరావు, చదలవాడ పద్మజ, గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ మండవ జానకిరామయ్య(మున్నా), తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీఓ యద్దనపూడి రామకృష్ణ, ఈఓపీఆర్డీ వంగా శ్రీనివాసరావు, ఎస్సై పల్లా నాగకల్యాణి, ఉప సర్పంచ్ వెంట్రప్రగడ గోపాలకృష్ణ(వెంకన్న), వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలి



రక్త దానం చేస్తున్న విద్యార్థులు

మొవ్వ: రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ సూచించారు. మొవ్వ గ్రామంలోని వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం సేవా పక్వడ కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మచిలీపట్నం డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి ప్రారంభించారు. 22మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి భవిరి శంకర్నాథ్, జిల్లా చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులు కె.రామాంజనేయులు, అధ్యాపకులు నాగపరమేశ్వరి, ఆర్.వెంకయ్య, డాక్టర్ వసుధ, పీడీ మణిప్రసాద్, డాక్టర్ సీహెచ్ ఆనంద కుమార్ పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతి తీరని లోటు



విలేకరులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

గుడివాడ టౌన్: హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటని గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన వ్యక్తిగత కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్త ఆహార వృద్ధిలో భారత్ స్వయం సంవృద్ధి సాధించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. తన పరిశోధనతో మేలైన వరి వంగడాలను సృష్టించి పద్మభూషణ్, పద్మవిభూషణ్, రామన్ మెగాసెస్ లాంటి ఎన్నో పురస్కారాలు అందుకున్న గొప్ప వ్యక్తి మృతి భారతదేశానికి తీరని లోటన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస ఆటో ఇంజినీరింగ్స్ ఎండీ వెంకట సురేష్ బాబు పాల్గొన్నారు.

పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి



పామర్రులో పింఛను లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్

పామర్రు: అర్హలందరూ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని పలు సచివాలయాలకు చెందిన పింఛను లబ్ధిదారులను రాండమ్ చెకప్ శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే సామాజిక పింఛన్లు సరాసరి లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతో ఈ ర్యాండమ్ చెకప్ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 17 సచివాలయాల నుంచి 24 మంది లబ్ధిదారులను వారి వేలి ముద్రలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. అందరూ అర్హులైన లబ్ధిదారులుగా ఉన్నట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వ పాలన



తాళాలు, ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న నాయకులు

గుడివాడ టౌన్: పేదలకు నివాసయోగ్యం కల్పించడం అభివృద్ధిలో భాగం కాదా అని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో శుక్రవారం టిడ్కో గృహాల లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు, ఇంటి తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వసతులతో కూడిన 450 ఇళ్లను నేడు లబ్ధిదారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. విడతల వారీగా లబ్ధిదారులకు ఇళ్ల కేటాయిస్తుంటే అభివృద్ధికి నోచుకోలేదని ప్రతిపక్షాలు దాడిచేయడం విడ్డూరంగా ఉందన్నారు. కోట్లాది రూపాయలు హెచ్చించి పట్టణంలో ఫ్లైఓవర్, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి, బస్టాండ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిపక్షాల కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయో లబ్ధిదారులే రేపు ప్రతిపక్షాలకు సమాధానం చెబుతారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కె ఆంజనేయప్రసాదు, కృష్ణమోహన్, భాస్కరరావు, మూడెడ్ల ఉమ పాల్గొన్నారు.

భద్రతా పథకాలపై అవగాహన అవసరం



మృతురాలి భర్త గంగరాజుకు చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ దుర్గారావు

మండవల్లి: ప్రధాన మంత్రి సామాజిక భద్రతా పథకాలపై అవగాహన అవసరమని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండల అధ్యక్షుడు టి.అప్పారావు అన్నారు. మండలంలోని భైరవపట్నం శివారు శోభనాద్రిపురంలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో చేరి మృతి చెందిన బి.వెంకటేశ్వరమ్మ భర్త గంగరాజుకు రూ.2 లక్షల చెక్కును శుక్రవారం అందజేశారు. ఐక్య వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో పీఎం భద్రతా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ దుర్గారావు మాట్లాడుతూ అటల్ పెన్షన్ యోజన పథకంలో 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉన్నవారు చేరవచ్చన్నారు. బుక్ కీపర్ సీహెచ్ కనకదుర్గ, శ్యామలరావు, శ్రీనివాసరావు, శిరీష, ఆర్.డాని పాల్గొన్నారు.

చోరగుడిలో రహదారికి మరమ్మతులు

పమిడిముక్కల: మంటాడ-లంకపల్లి ప్రధాన రహదారి చోరగుడి గ్రామ పరిధిలో గుంతలమయంగా మారింది. వర్షం పడితే గుంతల్లో నీరు చేరి రహదారి కనబడని పరిస్థితి నెలకొంది. సర్పంచ్ కందుమళ్ల పూర్ణకుమారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రహదారిని చదును చేసి, బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్‌తో గుంతలు పూడ్చించారు.

ఘనంగా గణేశ్ ఉత్సవాలు

పమిడిముక్కల: మండలంలో గణపతి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వీరంకిలాకు ఎస్టీఆర్ కాలనీలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి 13 రోజులుగా వైభవంగా పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులకు భారీ అన్నసంతర్పణ చేశారు. శనివారం స్వామి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

నవరాత్రి ఉత్సవాల రాటా ఏర్పాటు

గుడివాడ టౌన్: స్థానిక పిన్నమనేని నగర్ లోని శ్రీ నాగదుర్గాదేవి సమేత శ్రీ భద్రకాళీ అనంత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాటా ఏర్పాటు చేశారు. అక్టోబర్ 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పనులు ప్రారంభ సూచికగా ఈ రాటా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు కిషోర్, వైఎస్సార్ సీపీ నాయకులు కె.ఆంజనేయప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.

లేఖరుల పెన్ డౌన్

పామర్రు: పామర్రు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు వద్ద లేఖరుల శుక్రవారం పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లేఖరులు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్‌లో అమలు పరుస్తున్న 2.0 వర్షన్ రీత్యా లేఖరులు వచ్చే నెల 7వ తేదీ వరకు పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

వచ్చే నెల 9న మెగా అప్రంటీస్ మేళా

గుడివాడ టౌన్: స్థానిక కేబీఆర్ గవర్నమెంట్ ఐటీఐ కళాశాలలో ప్రధానమంత్రి నేషనల్ అప్రంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జి హరిధర్మేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 9 ఉదయం 9 గంటల నుంచి ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహిస్తున్న ఈ మేళాలో ఐటీఐ పూర్తిచేసిన ప్రతి ఒక్కరూ అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 08674-295953, 9908518799 లను సంప్రదించాలని కోరారు.

పెరికెగూడెంలో అమృత కలశ యాత్ర



మట్టిని ఎంఈఓకు అందజేస్తున్న హెచ్‌ఎం

మండవల్లి: మండలంలోని పెరికెగూడెం, మొకాసా కలవపూడి గ్రామాల్లో నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమృత కలశ యాత్ర నిర్వహించారు. గ్రామాల్లో మట్టిని సేకరించి, దానిని కలశంలో వేసి, ఎంఈఓ రత్నసునందమ్‌కు అందజేశారు. పెరికెగూడెం యుపీ స్కూల్ హెచ్‌ఎం డీవీ రామకృష్ణ, మొకాసాకలవపూడి హెచ్‌ఎం ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. మండవల్లిలో అమృత కలశ యాత్రలో మట్టిని సేకరించి హైస్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, వైఎస్సార్ సీపీ నాయకులు సురేష్, హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, సీఆర్పీ స్వారక కుమారి పాల్గొన్నారు.

మోహన్ మరణం తీరని లోటు

కైకలూరు: గుండెపోటుతో శుక్రవారం మరణించిన పల్లెవాడ మాజీ సర్పంచ్ దుట్టా మోహన్(50) లేని లోటు తీరనిదని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. గ్రామంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని భార్య దుట్టా మణి పల్లెవాడ సర్పంచ్‌గా ఉన్నారు. కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ అడవి కృష్ణ, ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు వినయ్, వైస్ ఎంపీపీ జహీర్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బలరామరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల అశోక్, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి ఉన్నారు.

3 నుంచి పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

కైకలూరు(కలిదిండి): కలిదిండిలోని డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో అక్టోబరు 3వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మల్లపరాజు శుక్రవారం తెలిపారు. కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో మిగిలిన సీట్లు భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టామని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 90102 22192లో సంప్రదించాలని పేర్కొన్నారు.

పురాతన కోటను అభివృద్ధి చేయాలి

మండవల్లి: కానుకొల్లులోని పురాతన కోటను అభివృద్ధి చేయాలని మాజీ సర్పంచ్ సత్యనారాయణ కోరారు. 5వ శతాబ్దం నుంచి ఇక్కడ కోట ఉండటంతో పర్యాటక ప్రదేశంగా పేరు గడించిందన్నారు. 13 ఎకరాల 62 సెంట్లలో విస్తరించిన కోట ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో చిక్కుకుందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోట అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉత్సాహంగా నా భూమి-నా దేశం

కైకలూరు: దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోడానికి ఏర్పాటు చేసిన 'నా భూమి-నా దేశం' కార్యక్రమం ఉత్సాహంగా పలు పాఠశాలల్లో శుక్రవారం జరిగింది. కలిదిండి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అసెంబ్లీ సమయంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అమృత కలశంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎంఎస్ స్వామి, పాఠశాల విద్యా కమిటీ సెక్రటరీ బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కైకలూరు ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో అమృత కలశంతో విద్యార్థులు ర్యాలీ చేశారు. విద్యార్థులకు 'నా భూమి-నా దేశం' కార్యక్రమ విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు.

పెదపాలపర్రులో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నా భూమి-నా దేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పెదపాలపర్రు ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం డి.పద్మావతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మట్టితో కలశాన్ని రూపొందించారు. మట్టి విలువను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అదేవిధంగా పెయ్యేరు, నరసన్నపాలెం, గురజ, సంఘర్షణపురం ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు



కలిదిండిలో జరిగిన అన్నసమారాధనలో వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం జరిగిన అన్నసమారాధన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో ఆది వినాయక యూత్, కైకలూరు డీఎన్నార్ కాంప్లెక్స్ వద్ద కూరగాయలు, పండ్ల వర్తక సంఘం, కలిదిండిలో సిద్ధి వినాయక స్వామి గణపతి నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని అన్నసమారాధనలు భారీగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో కైకలూరు ఎంపీపీ అడవి కృష్ణ, తలారి జాన్, ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి బుజ్జి, కన్నా రమేష్, కన్నా బాబు, సింగంశెట్టి రాము, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవి కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, మనీ ముక్కల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రాంబాబు, నిమ్మల సాయి, పంజా నాగు, జక్కా శివాజీ, సమయం వీరాంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను జయప్రదం చేయండి

కైకలూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సూచించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగే వైద్య శిబిరాల్లో ప్రత్యేక వైద్యుల సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటి రోజు శనివారం మండవల్లి మండలం అయ్యవారి రుద్రవరం, ముదినేపల్లి మండలం చిగురుకోట, కలిదిండి మండలం కలిదిండి-2, కైకలూరు మండలం పెంచికలమర్రు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామ నాయకులు అక్టోబర్ 10వ తేదీలోపు తమ గ్రామ ముఖ్య కూడలిలో పార్టీ జెండా ఆవిష్కరణకు శాశ్వత పార్టీ దిమ్మెను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమ నిర్వహణకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన వల్లూరుపాలెం విద్యార్థులు

తోట్లవల్లూరు: వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మాసిలోమణి తెలిపారు. జమీగొల్వేపల్లిలో పామర్రు నియోజకవర్గ స్థాయి ఖోఖో క్రీడాకారుల ఎంపిక పోటీలు శుక్రవారం జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో అండర్-14 బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన తనుశ్రీ, రమ్య, అండర్-17లో రమ్యశ్రీ, పావని, శ్రావణి, అండర్-17 బాలుర విభాగంలో రాజేష్, సంజయ్ ఎంపికైనట్లు మాసిలోమణి తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం స్వరాజ్యలక్ష్మి, పెనమకూరు వ్యాయామ ఉపాధ్యాయుడు బాలు అభినందించారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

మండవల్లి: మండలంలో శనివారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభంకానున్నట్లు ఎంపీడీఓ సీకే వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీన అయ్యవారిరుద్రవరం సచివాలయంలో, అక్టోబర్ 3న భైరవపట్నం ఎంపీపీ పాఠశాలలో, 4న గన్నవరం గ్రామ సచివాలయంలో, 5వ తేదీన చింతపాడు సచివాలయం నందు, 6న కానుకొల్లు ఆరోగ్య కేంద్రంలో, 7న ఇంగిలిపాకలంక ఎంపీపీ స్కూల్‌లో, 9న కొవ్వాడలంక సచివాలయం నందు, 10న లింగాల హైస్కూల్‌లో, 11న లోకుమూడి హైస్కూల్‌లో, 12న పెరికెగూడెం గ్రామ సచివాలయం నందు, 13న పెరికెగూడెం ఎంపీపీ స్కూల్ నందు, 16న పుట్లచెరువు ఎంపీపీ స్కూల్ నందు, 17న పులపర్రు ఎంపీపీ స్కూల్ నందు, 18న ఉనికిలి గ్రామ ఆరోగ్య కేంద్రంలో, 19న తక్కెళ్లపాడు కమ్యూనిటీ హాల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలో శనివారం నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ విఠల్‌పాల్ తెలిపారు. శనివారం మేడూరు హైస్కూల్‌లో, 3వ తేదీన కపిలేశ్వరపురం హైస్కూల్‌లో, 4న పమిడిముక్కల హైస్కూల్లో, 5న ఐనంపూడి సచివాలయంలో, 6న కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో, 7న తాడంకి హైస్కూల్‌లో, 9న చోరగుడి హైస్కూల్లో, 10న మర్రివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో, 11న లంకపల్లి ప్రాథమిక పాఠశాలలో, 12న గురజాడ పాఠవాలలో, 13న వీరంకి ప్రాథమిక పాఠశాలలో, 16న హనుమంతపురం హైస్కూల్‌లో, 17న అలీనఖీపాలెం పాఠశాలలో, 18న మంటాడ ప్రాథమిక పాఠశాలలో, 19న ఐనపూరు ప్రాథమిక పాఠశాలలో, 20న అగినపర్రు ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలో శనివారం నుంచి వచ్చేనెల 30వ తేదీ వరకు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్‌ను ఎంపీడీఓ పి.మల్లీశ్వరీ శుక్రవారం ప్రకటించారు. ఈ నెల 30న చిగురుకోట జెడ్పీ హైస్కూల్, వచ్చే నెల 3న ఊటుకూరు గ్రామ సచివాలయం, 4న అల్లూరు జెడ్పీ హైస్కూల్, 5న పేరూరు ప్రాథమిక పాఠశాల, 6న పెదగొన్నూరు ఎంపీయూపీ పాఠశాల, 9న సింగరాయపాలెం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళావేదిక, 11న వాడవల్లి గ్రామ సచివాలయం, 12న వైవాక ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా 16న కోడూరు సచివాలయం, 17న బొమ్మినంపాడు హైస్కూల్, 18న పెయ్యేరు సచివాలయం, 19న పెనుమల్లి సచివాలయం, 20న వడాలి సచివాలయం, 21న శ్రీహరిపురం ప్రాథమికోన్నత పాఠశాల, 25న వణుదుర్రు సచివాలయం, 26న పెదపాలపర్రు ప్రాథమిక పాఠశాల, 28న కొరగుంటపాలెం రైతుభరోసా కేంద్రం, 30న ముదినేపల్లి జెడ్పీ హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

గుడివాడరూరల్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి సతీష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 సచివాలయాల్లో రెండు టీంలుగా ఏర్పడి వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో ఆయా గ్రామాల్లోని ప్రజలకు పలు రకాల వైద్య సేవలు అందించి మందులు ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమాల వివరాలు..

జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం రామనపూడి సచివాలయ పరిధిలోని ఎంపీయుపీ పాఠశాల వద్ద ప్రారంభించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి సతీష్‌కుమార్ తెలిపారు. అక్టోబర్ 3న బొమ్ములూరు ఎంపీయుపీ పాఠశాల వద్ద, అక్టోబర్ 6న కల్వపూడి అగ్రహారం సచివాలయం వద్ద, 9న మల్లాయపాలెం-2 సచివాలయ పరిధిలోని లలిత పబ్లిక్‌స్కూల్ బాలకృష్ణనగర్‌లో, 12న ఎంపీయుపీ పాఠశాల శేరీగొల్వేపల్లిలో, 17న బిళ్లపాడు సచివాలయం వద్ద, 19న జెడ్పీ హైస్కూల్ చౌటపల్లిలో, 20న ఎంపీయూపీ పాఠశాల దొండపాడులో, 24న ఎంపీయూపీ పాఠశాల లింగవరంలో, 26న మల్లాయపాలెం సచివాలయం-1 వద్ద, 28న ఎంపీయుపీ పాఠశాల వలివర్తిపాడులో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.